# తగిన శాస్త్రి

పూర్వం అవంతీ రాజ్యాన్ని అమరసింహుడనే రాజు పాలించేవాడు. అతనికి కృష్ణరాయల వలెనే కవిత్వంలోనూ సాహిత్యంలోనూ అభిలాష మెండు. అతనివద్ద లింగదాసు అనే జంగము ప్రధానమంత్రిగా ఉండేవాడు. అతనికి విద్యాగంధం అంటలేదు. అందుచే అతడు పండితులెవరేనా కవిత్వం చేత రాజును మెప్పిస్తే తనపదవికేం ముప్పు వస్తుందోనని పండితులనందరినీ అవకతవక ప్రశ్నలువేస్తూ అవమానిస్తూ ఉండేవాడు. అతను పండితులను 'బా - మే - తు - త' అనే ప్రశ్న వేసేవాడు. దానికి అర్థం చెప్పలేక పండితులు అవమానింపబడేవారు. ఈవిధంగా తన పదవిని కాపాడుకుంటున్నాడా లింగదాసు.

ఆ రాజ్యములోనే సూరిశాస్త్రి అనే యుక్తిపరుడున్నాడు. వానికి మంత్రిపదవి పొందాలని కుతూహలంగావుండేది. అందుచే మంత్రి యొక్క సంగతులన్నీ వివరంగా తెలుసుకున్నాడు. లింగదాసుకు భార్యాబిడ్డలు లేరు. ఒకవేశ్యమాత్రం ఉండేది. ఇది తెలిసిన శాస్త్రి ప్రతిరోజు ఆవేశ్యకు పంచాంగం చెప్తూ ఉండేవాడు. ఆమె ఏమిచ్చినాపుచ్చుకునేవాడుకాడు. ఒకరోజున ఆమె "శాస్త్రుల్లుగారూ ప్రతిరోజూ పంచాంగం చెప్తూ, నే నేమిచ్చినా పుచ్చుకోకుండాఉన్నారు. మీ కేమి కావాలో చెప్తే అది యిస్తాను" అని కోరింది. అందుకాతడు "లింగదాసు నడిగి బా - మే - తు - త అన్నదానికి అర్థం కనుక్కొని చెప్పమన్నాడు.

ఆ దినం లింగాదాసు వచ్చేసరికి మల్లిక (వేశ్య) అలకపాన్పు చేరివుంది. లింగదాసు ఆమెను బ్రతిమాలగా 'బా - మే - తు - త' అన్నదానికి అర్థంచెప్పమంది. "దీనిలోనే నా మంత్రిపదవి వుంది. ఇది ఎవరికేనా చెప్తే నా పదవికే ముప్పు

రాళ్ళపల్లి గౌరిపతిశాస్త్రి

కాబట్టి ఎవరికీ తెలియనివ్వకు" అని దానిఅర్థం చెప్పేడు. మరునాడు యథాప్రకారం శాస్త్రి రావడమూ, మల్లిక రహస్యం తెలియబర్చడమూ జరిగింది.

సూరిశాస్త్రి కాశ్మీరశాలువ ధరించి చెవులనున్న బంగారుకుండలాలు జిగేల్ మంటూవుంటే రాజుగారి సభకు వచ్చేడు. రాజుకు నమస్కరించేడు.

రాజు: ఎవరుమీరు ?

శాస్త్రి: నాపేరు సూరిశాస్త్రి. ప్రభువువారి అనుగ్రహం కోరి వచ్చేను.

రాజు: మంత్రీ! ఈతని పరీక్షింపుము.

లింగదాసు: చిత్తం.

శాస్త్రి: కాని ఒక్క నియమం మహారాజా. ఈతని పరీక్షలో నేను గెలిచి, నే నడిగినదానికి యితడు సమాధానం చెప్పకపోతే మంత్రి పదవినుండి తప్పుకొని నాకాపదవి యివ్వాలి.

రాజు: ఒప్పుకున్నావా లింగదాసూ.

లింగదాసు: చిత్తంప్రభూ.

శాస్త్రి: మంత్రీ పరీక్షించు.

లింగదాసు: బా - మే - తు - త అన్నదానికి అర్థం తెలియజేయి?

శాస్త్రి: దాని సమాధానం వ్రాసి రాజుగారి కివ్వండి. తర్వాత నేను చెప్తాను.

లింగదాసు: సరే (అని ఒక తాటాకుపై అర్థంవ్రాసి అవనీశ్వరుని కిస్తాడు) ఇక మీరు చెప్పండి శాస్త్రిగారూ!

శాస్త్రి: దీనిఅర్థం ఇది హామ రాజా (బా) బాపనోళ్ళకు (మే) మేకలకూ (తు) తులసి (త) తల్లడిస్తుంది. కారణం ఏమంటే బ్రాహ్మ




డిస్ట్రిబ్యూటర్లు :
మెసర్సు: వి. పి. రామలింగం & సన్సు
2/422, టంకసాలవీధి, మద్రాసు.

# ★ తగిన శాస్తి ★

ణులు తులసిని తెంపి చెవిని పెట్టుకుంటారు. మేకలూ తులసిని తిని వేస్తాయి. ఇక నే నడిగినదానికి ఇతను సమాధానం చెప్పాలి. మంత్రిగారూ! జ - గా - బూ - త అంటే ఏమిటో చెప్పండి.

రాజు: దీని సమాధానం నీవు కూడా వ్రాసియ్యి.

శాస్త్రి: చిత్తం (అని వ్రాసి యిచ్చును)

రాజు: లింగదాస్‌గారూ! చెప్ప లేరా దిక్కులు చూస్తున్నారు?

లింగదాస్: చిత్తం.

రాజు: అయితే నియమం ప్రకారం నీమంత్రిపదవి ఈసూరిశాస్త్రికి ఇచ్చి నీవు సెలవు పుచ్చుకోవచ్చును.

శాస్త్రిగారూ మీరు వ్రాసినది సభికులకు తెలియబర్చండి.

శాస్త్రి: (జ)జంగములకూ (గా) గాడిదలకూ (బూ) బూడిద (త) తల్లడిస్తుంది. కారణం ఏమిటంటే జంగములు బూడిద ఒళ్ళంతా పూసుకుంటారు. గాడిద బూడిద లోనే పడుకుని దొర్లుతుంది.

అని చదివేసరికి సభికులూ రాజూ పక్కలు చెక్కలయ్యేటట్లు నవ్వుకుంటారు. లింగదాసుగారు సభనుండి వెళ్ళిపోతాడు. పండితు లందరూ తమని అవమానించి నందుకు తగినశాస్త్రి జరిగిందని సంతోషిస్తారు. సూరిశాస్త్రి మంత్రిగావుండి పండితుల నాదరిస్తాడు. తన కీపదవి లభించడానికి కారణమైన మల్లికను బహువిధాల బహూకరిస్తాడు. ★


## అంతర్జాతీయ తపాలా బిళ్లల & తపాలా సమాచార ప్రదర్శనము

ఈస్ట్రర్న్‌కోర్టు, క్వీన్సువే, న్యూఢిల్లీ.

ప్రధాన హంశములు:

★ తపాలా బిళ్లల ప్రదర్శనము
★ తపాలా బిళ్లల సంగ్రహ చరిత్ర
★ వివిధదేశాల బాలబాలికల తపాలా నమూనాల పోటీలు - బహుమతులు పొందిన ఎంట్రీలు ప్రదర్శింపబడి యున్నవి.
★ తపాలా ప్రదర్శనము
★ ఓపెన్ యేర్ థియేటరులో సాంస్కృతిక ప్రదర్శనము

ప్రజలకు ఉచిత ప్రవేశము

**1954 అక్టోబరు 2 వ తేదీనుండి**

స్మారక సంచికలు మరియు యితర ప్రచురణలు దిగువ అడ్రసునందు లభించును.

అల్ ఫిలేటెలిక్ బీరో అండ్ డైరెక్టర్ జనరల్ పోస్ట్స్ అండ్ టెలిగ్రాప్స్, న్యూఢిల్లీ.

AC 587


టీచరు: దాసూ! నెలకు 15 రూపాయలు తీర్చే పద్ధతి మీద మీ నాన్నకు నేను 100 రూపాయలు అప్పు ఇచ్చే ననుకో! 6 నెలలు పోయిన తర్వాత మీనాన్న ఇంకా నా కెంత ఇవ్వాలిరా?

దాసు: 100 రూపాయలు సార్!

టీచరు: ఇంత చిన్న లెక్కను ఆపాటి అర్థం చేసుకో లేవురా!

దాసు: నేను లెక్కను అర్థం చేసుకున్నాను గాని మా నాన్నను మీరు అర్థం చేసుకో లేదండీ!

—ఎస్. బాలకృష్ణారావు, జయపురం.